ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు

చిత్రం: బాబు (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

(ఏయ్ ! బాబూ! నిన్నే.. ఊ..హు.. బాగుందా?

అబ్బా, ఎంత బాగుంది!

ఎంతా?

ఎంతో..ఓ..ఓ..

హహ్హహ్హ.. ఎంతో అంటే??

ఊ..ఊ..ఊ.. ఇంత.. )

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు..

ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు.. నాకున్నవేమో రెండే కన్నులు

ఎలా.. ఎలా.. ఎలా చూసేది? ఏది చూసేది?

ఎలా చూసేది? ఏది చూసేది?

చాలకుంటే..

ఆ.. హా..

కావాలంటే

ఓహో..

చాలకుంటే.. కావాలంటే.. నావి కూడా తీసుకో..

తనివి తీరా చూసుకో..

నీ తనివి తీరా చూసుకో

చరణం 1:

ఆ..హా.. ఆ..హా..ఆ..హా..హా..ఆ..హా..హా..హా

ఓ..హో.. ఓ..హో..ఓ..హో..హో..ఓ..హో..హో..హో

ఈ ఎరుపు బాగుందా.. తెలుపు కుదిరిందా?

ఈ ఎరుపు బాగుందా.. తెలుపు కుదిరిందా?

ఎరుపులో నీ వయసుంది..

అ హా..

తెలుపులో నీ సొగసుంది

ఎరుపు తెలుపులు నన్ను నిలువునా నలుపుతున్నాయి..

అమ్మొమ్మో.. ఎదలో సలుపుతున్నాయి

ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు.. నాకున్నవేమో రెండే కన్నులు

చాలకుంటే.. కావాలంటే.. నావి కూడా తీసుకో..

తనివి తీరా చూసుకో..

నీ తనివి తీరా చూసుకో

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 2:

పంతులమ్మా.. పంతులమ్మా కొత్త చదువు నేర్పుతావా

దర్జీ దొరా.. దర్జీ దొరా.. వలపు కొలత తీస్తావా

నింగీ నేలా.. నిండు మనసు.. నీకూ నాకూ వలపు కొలత

కొలతలన్నీ చెరిపి వేసే.. చెలిమిలోని కొత్త చనువు

ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు.. నాకున్నవేమో రెండే కన్నులు

ఎలా.. ఎలా.. ఎలా చూసేది? ఏది చూసేది?

ఎలా చూసేది? ఏది చూసేది?

చరణం 3:

నీ చిలిపి కన్నుల్లో.. చిగురు పెదవుల్లో

నవ్వు నువ్వై నిలవాలి.. నువ్వు నేనై కలవాలి
కనులు.. పెదవులు.. కలిసి మెలిసి కౌగిలించాలి..
అమ్మొమ్మొ్మా.. కరిగి పోవాలి

ఎన్నెన్ని వంపులు.. ఎన్నెన్ని సొంపులు.. నాకున్నవేమో రెండే కన్నులు

చాలకుంటే.. కావాలంటే.. నావి కూడా తీసుకో..
తనివి తీరా చూసుకో..
నీ తనివి తీరా చూసుకో

ChimataMusic.com
Patha Patala Parnasala